ఆరు విద్యుత్ మోటర్ల చోరీ

జూలపల్లి, జనవరి 17 : కాచాపూర్‌లో గుర్తు తెలియని వ్యక్తులు ఆరు కరెంట్ మోటర్లను అపహరించారు. వరి నాట్లు వేయడానికి సిద్ధం చేసుకున్న నారు ఎండి పోతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. వ్యవసాయ బావులకు అమర్చిన మోటర్లను దొంగలు గురువారం రాత్రి ఎత్తుకెళ్లారు. రైతులు కళ్లెం తిరుపతిరెడ్డి, జాడి దామోదర్, మ్యాకల అంజయ్య, తోటపల్లి శ్రీనివాస్, దూట లచ్చయ్య, దేవనందుల లచ్చయ్యకు చెందిన మోటర్లను దొంగలు అపహరించారు. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితులు పేర్కొన్నారు. మోటర్లు అపహరించుకుపోవడంతో సాగునీరు లేక పంట భూములు బీళ్లుగా మారుతున్నాయని బాధితులు వాపోతున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో దొంగలు హల్ చల్ చేస్తున్నారని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

డ్రైవర్లకు అవగాహన

పెద్దపల్లి టౌన్, జనవరి17: రోడ్డు ప్రమాదాల నియంత్రణపై జిల్లాలోని వ్యాన్, లారీ, ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించేందుకు సదస్సులు నిర్వహిస్తున్నట్లు రామగుండం ట్రాఫిక్ ఏసీపీ జీ నర్సింహులు తెలిపారు. జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్ రోడ్‌లోని డీసీఎం వ్యాన్, ఆటో డ్రైవర్లకు శుక్రవారం అవగాహన కల్పించారు. అనంతరం డ్రైవర్లతో ఏసీపీ ప్రతిజ్ఞ చేయించారు. ఇక్కడ పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ బర్ల అనిల్‌కుమార్, ఎస్ఐ, డ్రైవర్లు పాల్గొన్నారు.

సెక్యూరిటీ గార్డు గది ప్రారంభం

యైటింక్లయిన్ కాలనీ, జనవరి 17: సింగరేణి ఆర్జీ-2 ఓసీపీ-3 ప్రధాన ద్వారం వద్ద నూతనంగా నిర్మించిన సెక్యూరిటీ గార్డు చాంబర్‌ను జీఎం వెంకటయ్య శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ కార్యదర్శి రవీందర్, డీజీఎం మురళీకృష్ణ, గని మేనేజర్ పాండే, రక్షణ అధికారి పాపయ్య, ఎస్వో షరీఫ్, శ్యాంసన్, రాజయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కార్యాలయాలు శుభ్రంగా ఉంచుకోవాలి

పెద్దపల్లి: తబిత ఆశ్రమ విద్యార్థులతో కలెక్టర్ శ్రీహర్ష

● కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, జనవరి17: ప్రభుత్వ కార్యాలయాలు శుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లోని ప్రభుత్వ కార్యాలయాలను శుక్రవారం తనిఖీ చేశారు. అనంతరం సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. కార్యాలయాల నిర్వహణ సరిగా లేదన్నారు. సిబ్బంది డైనింగ్ హాల్ వద్ద మధ్యాహ్న భోజనం చేయాలని సూచించారు. సమయపాలన పాటిస్తూ విధులు సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అరుణ శ్రీ, దాసరి వేణు, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలి

ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. రామగుండంలోని తబిత సంరక్షణ కేంద్రం పిల్లలు కలెక్టర్‌ను కలిశారు. తబిత ఆశ్రమంలో చదువుతున్న 10 మంది విద్యార్థులకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం ప్రభుత్వ గురుకుల పాఠశాలలో కలెక్టర్ ప్రవేశం కల్పించారు. ఆ విద్యార్థులు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. గురుకుల పాఠశాలలో సీటు ఇప్పించిన కలెక్టర్, జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి కమలాకర్‌కు పిల్లలు కృతజ్ఞతలు తెలిపారు.

క్యాలెండర్ విడుదల

టీఎన్జీవోల సంఘం-2025 క్యాలెండర్లను ఆ సంఘం జిల్లా నాయకులతో కలిసి కలెక్టర్ శుక్రవారం విడుదల చేశారు. టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్, కార్యదర్శి సత్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షురాలు అనిత, ఉపాధ్యక్షులు రమేశ్, ప్రవీణ్, శ్రీనివాస్ గౌడ్, సౌమ్య, సుమలత, సురేందర్, సంపత్, శివ, హర్మిందర్, రాజయ్య మహేందర్ రెడ్డి ఉన్నారు.

సర్వే త్వరగా పూర్తి చేయాలి

పెద్దపల్లి టౌన్, జనవరి17: సంక్షేమ పథకాలు అర్హులకు అందించేందుకు చేపట్టిన సర్వే త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. బంధంపల్లిలో అధికారులు చేస్తున్న సర్వేతీరును కలెక్టర్ పరిశీలించారు. అర్హుల ఎంపిక సర్వే రెండు రోజుల్లో పూర్తి చేయాలని, అనంతర వార్డు సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. రైతు భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలకు అర్హుల జాబితాను సిద్ధం చేసి ప్రదర్శించాలని కోరారు. ఇక్కడ పెద్దపల్లి తహసీల్దార్ రాజ్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ స్వప్న, సర్వేయర్ సునీల్, ఏఈవో వినయ్, జనార్దన్ ఉన్నారు.

క్వార్టర్ల కేటాయింపునకు కౌన్సెలింగ్

రామగిరి, జనవరి 17 : రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీకాలనీలో క్వార్టర్ల కేటాయింపుపై సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. మొత్తం 175 ఖాళీ క్వార్టర్లు ఉండగా ప్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కోసం 61 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు 26 మంది హాజరు కాగా, 21 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఎస్వో టూ జీఎం జీ రఘుపతి తెలిపారు. కార్యక్రమంలో గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం రామచంద్రారెడ్డి, సాయికృష్ణ, పర్సనల్ విభాగాధిపతి బీ సుదర్శనం, సివిల్ డీజీఎం రాజేంద్ర కుమార్, ఎస్టేట్స్ అధికారి కే అయిలయ్య, డీపీఎం గుర్రం శ్రీహరి, క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, సదయ్య పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాల తొలగింపునకు సన్నాహాలు

కోల్‌సిటీ/జ్యోతినగర్, జనవరి 17: గోదావరిఖనిలోని కూరగాయల మార్కెట్ సమీపంలో ప్రధాన రోడ్డును ఆనుకొని ఉన్న అంబేద్కర్ విగ్రహంతోపాటు నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుట టీ జంక్షన్ వద్ద ఉన్న బాబా సాహెబ్ విగ్రహాన్ని తొలగించేందుకు కార్పొరేషన్ అధికారులు సిద్ధమైనట్లు తెలుస్తున్నది. దీంతో స్థానిక అంబేద్కర్, దళిత సంఘాల నాయకుల నుంచి ఆందోళన వ్యక్తమవుతున్నది. విగ్రహాల తొలగింపుపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ అంబేద్కర్ సంఘం నాయకులు శుక్రవారం జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్‌తో పాటు కమిషనర్ జే అరుణశ్రీని కలిసి వినతి పత్రాలు అందజేశారు. కొంత మంది మున్సిపల్ అధికారులు కావాలనే అంబేద్కర్ విగ్రహాలను తొలగించేందుకు కుట్రలు చేస్తున్నారని ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బొంకూరి మధు ఆరోపించారు. ఆ ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రిటైర్డు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బీ రాజయ్య, సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, మైస రాజేశ్, ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల రమేశ్ బాబు, డిప్యూటీ సీఈవో మిట్టపల్లి రాజేందర్, కాంపెల్లి సతీశ్, పొట్ట పోచయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కారుణ్య నియామక పత్రాలు అందజేత

రామగిరి, జనవరి 17: ఆర్జీ-3 ఏరియాలోని వివిధ గనులు, విభాగాల్లో విధులు నిర్వర్తిస్తూ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన, మృతి చెందిన ఉద్యోగులకు సంబంధించి 10 మంది డిపెండెంట్లకు కారుణ్య నియామక ఉత్తర్వులు శుక్రవారం అందజేశారు. ఆర్జీ-3 జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జీఎం ఎన్ సుధాకర్ రావు నియామక పత్రాలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు రామచంద్రారెడ్డి, కోట రవీందర్, అధికారుల సంఘం అధ్యక్షుడు వెంకటరమణ, ఎస్వో టూ జీఎం రఘుపతి, పీఎం సుదర్శనం, డీవైపీఎం సునీల్ ప్రసాద్ పాల్గొన్నారు.

రిటైర్డు ఉద్యోగుల వినతి

గోదావరిఖని, జనవరి 17: బొగ్గు గని రిటైర్డు ఉద్యోగులు, కార్మికుల పెన్షన్ పెంపుదల సమస్యను పరిష్కరించాలని కోరుతూ సింగరేణి రిటైర్డు ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దండం రాజు రాంచందర్‌రావు, ఉప ప్రధానకార్యదర్శి ఆళ వందార్ వేణుమాధవ్ కోల్ మంత్రిత్వశాఖ కార్యదర్శి, సీఎంపీఎఫ్ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ విక్రమ్‌దేవ్ దత్తాకు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ బోర్డు ఆఫ్ ట్రస్ట్ సమావేశంలో బోర్డు చైర్మన్‌తో పాటు కార్మిక సంఘాల నాయకులను కలిసి వినతిపత్రం అందజేసినట్లు పేర్కొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

వేదికపై ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

పాలకుర్తి, జనవరి17: ఈసాలతక్కళ్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1998-99 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు శుక్రవారం స్కూల్ ఆవరణలో అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. 25 ఏళ్ల తర్వాత పాఠశాల ఆవరణలో ఒకరినొకరి కలుసుకొని తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులు రామ్మోహన్, పద్మావతి, భూంరెడ్డి, వాసంతిలను సన్మానించారు. పూర్వవిద్యార్థుల సమ్మేళనం సందర్భంగా పాఠశాలలో పండుగ వాతావరణం కనిపించింది.

భూ సేకరణపై యాజమాన్యం దృష్టి

రామగిరి, జనవరి 17: సింగరేణిలో పలు ఓసీపీల విస్తరణకు భూసేకరణపై యాజమాన్యం దృష్టి సారించిందని శుక్రవారం కొత్తగూడెం కార్పొరేట్ నుంచి వచ్చిన ఎస్టేట్ జీఎం రాధాకృష్ణ తెలిపారు. ఆర్జీ-3,1 జీఎంలు సుధాకర్ రావు, లలిత్‌కుమార్‌లను ఆయన కలిశారు. భూసేకరణపై వారితో చర్చించారు. ఆర్జీ-3 పరిధి ఓసీపీ-1లో 330 హెక్టార్ల అటవీ భూమి, ఓసీపీ-2లో 88 ఎకరాల పట్టా భూమి, జీడీకే-5 ఓసీపీలో 103 ఎకరాల భూమికి అవార్డు పాస్ అయినట్లు తెలిపారు. ఆర్జీ-1 సుందిళ్లలో 265 ఎకరాల భూమి మైనింగ్ లీజ్ కింద ఉందని, కొందరు వాటిలో పంటలు సాగు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ భూమిని త్వరలో స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. మణుగూరు వీకే ఓసీపీలో 928 హెక్టార్ల భూమి ఫేజ్-1 కింద క్లియరెన్స్ వచ్చిందని, ఫేజ్-2కు ప్రయత్నాలు సాగుతున్నాయని వివరించారు. మణుగూరు ఓసీపీకి 58 ఎకరాల అటవీ భూమి, 160 హెక్టార్ల పట్టా భూమి, జేకే ఓసీపీలో 152 నుంచి హెక్టార్ల భూమి, గోలేటి ఓసీపీకి 615 హెక్టార్ల భూమి, శ్రీరాంపూర్ ఓసీపీకి 200 హెక్టార్ల భూమి, ఆర్‌కే ఓసీపీ ఫేజ్-2లో 365 హెక్టార్ల అటవీ భూమి అవసరం ఉందన్నారు. ఇతర ఓసీపీలకు కూడా భూమి అవసరం ఉందని చెప్పారు. సీఎండీ బలరాం , డైరెక్టర్ పా వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో భూసేకరణ వేగవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు . సమావేశంలో ఎస్టేట్ ఆఫీసర్ ఐలయ్య, అడిషనల్ మేనేజర్ సురేశ్, డిప్యూటీ మేనేజర్ శ్రీనివాస్, జూనియర్ ఎస్టేట్ ఆఫీసర్ శ్యామల ఉన్నారు.

19న ఐక్యత దినోత్సవం

పెద్దపల్లి టౌన్, జనవరి 17: ఈనెల 19న నిర్వహించనున్న కార్మిక, కర్షక ఐక్యత దినోత్సవాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు కోరారు. సీఐటీయూ రూపొందించిన కర పత్రాలను యూనియన్ కార్యాలయంలో శుక్రవారం విడుదల చేశారు. 2022లో జరిగిన రైతాంగ పోరాటానికి మద్దతుగా దేశ వ్యాప్తంగా ఈనెల 19న నిర్వహించనున్న కార్మిక, కర్షక ఐక్యత దినోత్సవాన్ని జయప్రదం చేయాలని విన్నవించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద గణేశ్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్, సావనపల్లి వెంకటస్వామి, రాజేందర్ పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

ధర్మారం,జనవరి17: పెర్కపల్లి జడ్పీ స్కూల్ గెజిటెడ్ హెడ్మాస్టర్ (జీహెచ్ఎం) పోతు ప్రభాకర్ మండల ఇన్‌చార్జి ఎంఈవోగా నియమితులయ్యారు. శుక్రవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు ఎంఐఎస్ సునీత, సీఆర్పీలు కవిత, శ్రీలత, ఏదుల్ల ప్రేమ్ సాగర్, డాటీ ఎంట్రీ ఆపరేటర్ సురేశ్ శుభాకాంక్షలు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

VEHICLE FOR SALE

★Maruthi Caiz Diesel, Model: 2016, Veh No: TS08 ET3151, Contact: INDUSIND Bank. Cell: 8790545692.
NTK-0000

PLOT FOR SALE

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

ప్రైవేట్ హాస్పిటళ్లకు అనుమతులు తప్పనిసరి

పెద్దపల్లి టౌన్, జనవరి17: ప్రైవేట్ హాస్పిటళ్లకు నిర్వహణకు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతులు పొందాలని జిల్లా వైద్యాధికారి అన్నప్రసన్న కుమారి స్పష్టం చేశారు. జెండా చౌరస్తాలోని లోటస్ ప్రైవేట్ హాస్పిటల్‌ను శుక్రవారం తనిఖీ చేశారు. దవాఖానలోని ఫార్మసీ, పరిసరాలు, ల్యాబ్, ధ్రువీకరణ పత్రాలు పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

స్వాతంత్ర్య సమరయోధుడికి నివాళి

సుల్తానాబాద్‌రూరల్,జనవరి 17: సుద్దాల గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు ఎరబెల్లి రంగరావు మృతి చెందగా పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య బాధిత కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. ప్రభుత్వ లాంఛనంగా పార్థివ దేహంపై జాతీయ జెండా కప్పి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం జిల్లా అధ్యక్షుడు బాలసాని వెంకటేశం, ఉపాధ్యక్షుడు కుర్మ రమేశ్ బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాశ్ రావు ఉన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

పెద్దపల్లి టౌన్, జనవరి 17: ఎఫ్‌సీఐ గోదాంలో పనిచేస్తున్న సెక్యూరిటీ, సిబ్బంది అగ్ని ప్రమాదాలపై నిత్యం అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి అగ్నిమాపక కేంద్రం అధికారి కే రాజేందర్ సూచించారు. శుక్రవారం ఎఫ్‌సీఐ గోదాంలో సెక్యూరిటీ, సిబ్బంది, హమాలీ కార్మికులకు అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన చర్యలు, పరికరాలు ఏ విధంగా ఉపయోగించాలో ప్రత్యక్షంగా చూపించారు.

ఆర్థికసాయం

జూలపల్లి, జనవరి 17 : తేలుకుంటలో నిరుపేద కుటుంబానికి చెందిన తీగల శారద ఇటీవల మృతి చెందింది. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. 'నేనున్నా' స్వచ్ఛంద సేవా సంస్థ తరపున రూ. 5 వేలు ఆ కుటుంబానికి అందజేశారు. ఇక్కడ మాజీ ఉపసర్పంచ్ చొప్పరి నర్సింగం, నాయకులు చొప్పరి శేఖర్, చిగురు రవీందర్‌రెడ్డి, మడ్డి శ్రీనివాస్, తీగల వీరేశం, నేవూరి శ్రీనివాస్, తీగల రవి, మ్యాకల శంకర్, గుజ్జేటి శంకర్, పిట్టల రాజ్‌కుమార్, తీగల మల్లయ్య పాల్గొన్నారు.

రెవెన్యూ ఆఫీస్ స్థలం పరిశీలన

ఓదెల, జనవరి 17: ఓదెలలో రెవెన్యూ కార్యాలయ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే విజయరమణారావు శుక్రవారం స్థల పరిశీలన చేశారు. ఇక్కడ రెవెన్యూ కార్యాలయానికి సొంత భవనం లేకపోవడంతో ఇటీవల నిధులు మంజూరయ్యాయి. గతంలో తాత్కాలికంగా పాలన కొనసాగించిన పాత ఎస్సారెస్పీ క్వార్టర్ల స్థానంలో నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే స్థల పరిశీలన చేశారు. ఓదెల, కొమిరె, పొత్కపల్లిలో ఇటీవల మృతి చెందిన వారి పలు కుటుంబాలను పరామర్శించారు.

పారిశుధ్య పనులు పరిశీలన

కోల్‌సిటీ, జనవరి 17: నగరంలోని పలు డివిజన్లలో రామగుండం కార్పొరేషన్ కమిషనర్ జే అరుణ శ్రీ శుక్రవారం పర్యటించారు. పారిశుధ్య పనులను పరిశీలించారు. విఠల్‌నగర్‌లో ప్రమాదకరంగా ఉన్న కల్వర్టును పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు చేపట్టాలని ఆదేశించారు. గౌతమినగర్‌లోని కంపోస్ట్ యార్డు, డ్రై రిసోర్స్ సెంటర్లను పరిశీలించారు. అనంతరం కార్పొరేషన్ కార్యాలయంలో పారిశుధ్య వాహన డ్రైవర్లతో సమావేశమై పలు సూచనలు చేశారు. ఆమె వెంట సహాయక కమిషనర్ రాయలింగు, ఈఈ రామన్, ఎస్ఐలు సునీల్ రాథోడ్, నాగభూషణం, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ మధూకర్ ఉన్నారు.

కుంటకు బుంగ.. నీట మునిగిన పొలాలు

ఓదెల, జనవరి 17: ఓదెల శివారులోని గొల్ల పోశాలు కుంట కట్టకు బుంగ పడింది. దీంతో కుంట వెనకాల నాటు వేసిన పొలాలు నీట మునిగాయి. ఎస్సారెస్పీ కాల్వ ద్వారా నీరు రాగా, ఈ కుంటకు మత్తడి లేని కారణంగా తూము వద్ద శుక్రవారం బుంగ పడింది. దీంతో కుంటలోని నీరంతా బయటకు పోవడంతో పొలాలు నీటమునిగాయి. పొలాల్లో ఇసుక మేటలు వేశాయి. దీంతో ఆ ప్రాంత రైతులు ఎస్సారెస్పీ, రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వడంతో పరిశీలించారు. వెంటనే ఎక్స్‌కవేటర్ తెప్పించి బుంగ పడిన ప్రాంతంలో మరమ్మతు పనులు చేపట్టారు. కాగా ఈ ఘటనలో అల్లం లచ్చయ్య, రెడ్డి తిరుపతి, దొమ్మటి కనకయ్య, మల్లయ్య, స్వామి, దూలం కొమురయ్య రైతులకు చెందిన దాదాపు 6ఎకరాల పంట నీటి ప్రవాహానికి కొట్టుకుపోయినట్లు పేర్కొన్నారు. మరమ్మతు పనులను ఎస్సారెస్పీ డీఈ భాస్కర్, ఏఈఈ శివరాజ్ పర్యవేక్షించారు.

పొలంలో ఇసుక మేటలు

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ముత్తారం, జనవరి 17: ఖమ్మంపల్లి నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను శుక్రవారం పట్టుకున్నట్లు ఎస్ఐ జీ నరేశ్ తెలిపారు. మండలంలోని ముత్తారం, అడవి శ్రీరాంపూర్‌లో రెండు ఇసుక రీచ్‌లు ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఈ రీచ్‌ల నుంచి మాత్రమే ఇసుక తరలించాలని పేర్కొన్నారు. మానేరు పరీవాహక ప్రాంతంలో ఎవరైనా ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

తొమ్మిది మందిపై కేసు

జూలపల్లి, జనవరి 17 : పెద్దాపూర్ పరిధి కుర్మపల్లెలో మట్టి రోడ్డును ధ్వంసం చేసిన ఘటనలో 9 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సనత్‌కుమార్ తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. రాజుల గుట్టలో చొప్పదండికి చెందిన మంద అంజయ్య కొన్నేండ్ల నుంచి 'వెంకటేశ్వర స్టోన్ క్రషర్' నిర్వహిస్తున్నాడు. క్రషర్ వద్దకు వాహనాలు వెళ్లడానికి వ్యవసాయ భూములు కొనుగోలు చేసి పదేళ్ల క్రితం దారి నిర్మించారు. తనకు దారి లేదని, డబ్బుల ఇవ్వాలని పలువురు బెదిరించినట్లు అంజయ్య పేర్కొన్నారు. పెద్దాపూర్‌కు చెందిన పెసరు పెద్దులు, కుర్మపల్లెకు చెందిన రాజన్నల రాయలింగం, రాజన్నల గట్టయ్య, రాజన్నల ఎల్లయ్య, రాజన్నల మల్లయ్య, బైర కొమురయ్య, రాజన్నల శంకర్, రాజన్నల రాజయ్య, జేసీబీ డ్రైవర్ సంపత్‌తో కలిసి రోడ్డుకు అడ్డంగా కందకం తీయించి రాకపోకలు నిలిపేశారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రెస్క్యూ అవార్డు గ్రహీతలకు సన్మానం

గోదావరిఖని/రామగిరి, జనవరి 17:సింగరేణి రెస్క్యూ సిల్వర్ జూబ్లీ అవార్డు అందుకున్న సింగరేణి ఉద్యోగులు చల్లా రవీందర్ రెడ్డి, బత్తుల రమేశ్, మడికంటి శ్రీనివాస్, మహమ్మద్ ఖాసీం, కటుకూరి రవీందర్‌రెడ్డిలను రెస్క్యూ జీఎం కారెం శ్రీనివాస్‌రెడ్డి, సూపరింటెండెంట్ బింగి మాధవరావు, ఇన్‌స్పెక్టర్ భాస్కర్‌రెడ్డి, నరసింహమూర్తి శుక్రవారం సన్మానించారు. సింగరేణి రెస్క్యూ సర్వీస్‌లో 25 ఏళ్లు పూర్తి కావడంతో ఇటీవల జార్ఖండ్‌లోని ధన్‌బాద్‌లో జరిగిన సిల్వర్ జూబ్లీ వేడుకల్లో రెస్క్యూ సిల్వర్ జూబ్లీ అవార్డు లభించడంపై హర్షంవ్యక్తం చేశారు. రామగుండం ఏరియా ప్రధాన రెస్క్యూ స్టేషన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డు గ్రహీతలను సత్కరించారు. ఇక్కడ రెస్క్యూ స్టేషన్ సిబ్బంది జక్కుల కిషన్‌రావు, వీ కళాధర్, మురళీకృష్ణ, అఖీపుద్దీన్, సంజీవ్, శ్రావణ్, ఎస్‌కే నవాబ్, యాక్టివ్ రెస్క్యూ ట్రైనీ పర్సన్స్ ఉన్నారు.

ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి

జ్యోతినగర్, జనవరి 17: రామగుండం బీ పవర్‌హౌస్ నుంచి గంగానగర్ బ్రిడ్జి వరకు ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని బీఆర్ఎస్ రామగుండం కార్పొరేషన్ సమన్వయ కమిటీ సభ్యుడు, బీసీసెల్ అధికార ప్రతినిధి వొల్లాల మల్లేశం కోరారు. శుక్రవారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీని మున్సిపల్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు.

సర్వే పరిశీలన

సుల్తానాబాద్/సుల్తానాబాద్ రూరల్, జనవరి 17 : రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్‌కార్డుల జారీ అమలుకు చేపట్టిన సర్వే ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు తెలిపారు. సుల్తానాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. గ్రామ సభల ద్వారా ఎంపికైన జాబితాను సంబంధిత కార్యాలయాల్లో ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు. అంతకు ముందు గర్రెపల్లి, నర్సయ్యపల్లిలో రేషన్ కార్డులు, భూ సర్వేను పరిశీలించారు. ఇక్కడ తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో దివ్యాదర్శన్‌రావు, ఉన్నారు.

జూలపల్లి, జనవరి 17 : జూలపల్లిలో జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా సర్వే తీరును పరిశీలించారు. సర్వే పారదర్శంగా ఉండాలని సూచించారు. ఇక్కడ తహసీల్దార్ స్వర్ణ, ఎంపీడీవో పద్మజ, ఏవో ప్రత్యూష, పంచాయతీ కార్యదర్శి ఖాజా ఉన్నారు.

గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ ప్రచారం

జూలపల్లి, జనవరి 17 : ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వచ్చే నెల 7న 'లక్ష డప్పులు- వెయ్యి గొంతులు' మహా ప్రదర్శన విజయవంతం చేయాలని కోరుతూ ఆ సంఘం నాయకులు నాగులపల్లి, తేలుకుంట, పెద్దాపూర్, జూలపల్లిలో శుక్రవారం ప్రచారం చేపట్టారు. డప్పు కళాకారులు, యువతీ, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున తరలి వెళ్లడానికి సన్నద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు. పెద్దపల్లిలో ఈ నెల 21న నిర్వహించనున్న సన్నాహక సభకు మందకృష్ణ మాదిగ హాజరవుతారని వెల్లడించారు.మండలాధ్యక్షుడు సీపెల్లి అంజయ్య, మండల ఇన్‌చార్జి నెరువట్ల రామస్వామి, కల్లెపెల్లి లింగయ్య, మల్లారపు మల్లేశం, మల్లారపు పెద్ద మల్లేశం, లంక తిరుపతి, మల్లారపు చుక్కయ్య పాల్గొన్నారు.

31న భూమి పూజ

పెద్దపల్లి టౌన్, జనవరి17: ఈ నెల 31న కరీంనగర్‌లో ప్రజాయుద్ధ నౌక గద్దర్ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ